# క్రైస్తవ జీవితము

## రక్షణానందము

### 348 క్రీస్తునందలి నా యానందము

రా - కళ్యాణి (చాయ : దారుణమగు మరణ) తా-త్రిపుట

నా కింత ప్రోత్సాహా - నందంబుల్ గల్గుట -కే కర్త ఘనమైన - హేతువై యుండు = నాకు గల యున్నత కతమ్మే - నాధుఁ డగును నేను మురియు - శ్రీకరంబగు నామ మేది - సిల్వఁబద్ధ యేసు క్రీస్తే ॥నా కింత॥

1. ఎవరు నా భక్తికి - హితమైనట్టి పునాది - యెవరు నా కంఠంబు - నెత్తెన్ పాటలతో = ఎవరు నా పాపముల - భారము నెత్తుకొని దేవునికి నాకును - చివరకున్ స్నేహంబు కలిపిరి - సిల్వఁబద్ధ యేసు క్రీస్తే ॥నా కింత॥

2. నేను నా విధు లెల్ల - నిశ్చయంబుగ నెఱుఁగ - జ్ఞాన మిచ్చుచునుండు జ్ఞాని యెవ్వారు = వాని యెడల నను యధార్థ - పరునిగాఁ గావించి యవినా - చే నెరవేర్పించు నెవరు - సిల్వఁబద్ధ యేసు క్రీస్తే ॥నా కింత॥

3. ఎవరు నా శత్రువు - నెదిరించి గెల్చిరి - యెవరు నా శోకంబు - నెగురఁ గొట్టిరి = ఎవరు నా హృదయంపు మూర్ఛను - నీడ్చి సేదను దీర్చి మనసు - చివుకు మను గాయంబు మాన్పిరి - సిల్వఁబద్ధ యేసుక్రీస్తే ॥నా కింత॥

4. మరణంబులో నాకుఁ - జిర జీవ మెవ్వారు - మరణంబునకె గొప్ప మరణ మెవ్వారు = విరివిలేని మహిమ సేలు - దరిని నుండఁగ నన్నుఁ జెంతను - స్థిరముగ స్థాపించు నెవరు - సిల్వఁబద్ధ యేసుక్రీస్తే ॥నా కింత॥

5. నన్ను రక్షింప మర-ణం బొందియు సమాధి - నెన్నటికిని గెల్చి - యున్న ప్రభునందు = నున్న విశ్వాంసబె నాకు - నుత్సవంబును గలుగ జేయును -చెన్నగు నా ప్రభు విఁ కెవ్వరు - సిల్వఁ బద్ధ యేసు క్రీస్తే ॥నా కింత॥

-ముంగమూరి దేవదాసు



### 349 రక్షణానందము

రా - కళ్యాణి (చాయ : ఎంతో సుందరమైనవి) తా-త్రిపుట

సంతోషింపరె ప్రియులారా - యేసుని చెంత - సంతసింపరె మనసార = ఎంతో ప్రేమించి య - నంతు డొసగెను సుతుని - వింతగ బ్రతుకువ - సంత శోభను దాల్చె = అంతరంగములో వసించిన - చింత లెల్లను వాడ బారెను - గంతు లిడుచును నూత్నజీవ [1]ల - తాంతములు పూయంగ దొడగెను ॥సంతో॥

1. సిలువలో వలరారిన - యేసునిప్రేమ - ఫలియించె హృది వనమున = కలుష మెల్లను బాపు - కలువరిలో భక్తి - పలవులు చిగిరించి - చెలుని పాద పద్మములు = అలుముకొని యా రాధనంబున - మలయ మారుత వీచికలపై - మలపు గొనుచు సమర్పణంబును - సులలితముగా జేయ దొడగెను ॥సంతో॥

2. పాపతాపము తొలగెను - జీవితపు తు-ఫానులన్నియు నణగెను = ప్రాచీన సర్పము - పగబట్టి పడగెత్తి - పంతమున ననుడాసి - పటువున కఱవంగా = పాప మరణపు విఱుగుడగునా - ప్రభుని యమృత రక్తసారము - ప్రాణ భిక్షను బెట్టెను మరి - పగతుని యోడించె న హాహా ॥సంతో॥

3. యాత్ర పథమున యేసుడు - ప్రకాశింప -రాత్రియె పగలాయెను = నేత్రములు వికసింప - ధాత్రి నా బసలోప -విత్ర వాక్యములో వి- చిత్ర కృపలను గాంచి = గాత్ర వీణను మీటి దేవుని - స్తోత్ర గీతము పాడి పుణ్య - క్షేత్ర పథమున బోవ యేసుడు - మిత్రుడై నడిపింప దొడగెను ॥సంతో॥

4. సిరిసంపదలు యున్నను - లేకున్నను - కఱుణావరములు తరుగవు = పైరు పంటలు గాని - పరువు ప్రతిష్టలు - కఱువైనగానినే - మురియుదు మదిలోన = గిరులపైనను-పరుగు లిడుటకు [4]హరిణ పాదము లొసగె యేసుడు వెఱతునా చింతింతునా క - ల్వరిని ప్రేమలు కురియుచుండగ ॥సంతో॥

-ఏ.బి. మాసిలామణి

[1]పూవులు. [2]గాలికెరటములపై. [3]అడుచు. [4]లేడి.